క్లుప్తంగా

రాష్ట్రంలో పారదర్శకంగా పాలన



కైకరంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఉంగుటూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకంగా పాలన చేస్తున్నారని, అర్హతే ప్రామాణికంగా పథకాలను అమలు చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. 12వ రోజున కైకరం గ్రామంలో వైఎస్సార్ సీపీ 6, 7 వార్డుల నాయకులు చిన్నబాబు, శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ కోరిపల్లి జయలక్ష్మి శ్రీనివాస్, నాయకులు పుప్పాల గోపి, మట్టా మురళి, నక్క శ్రీనివాసరావు, గంజి ప్రభాకర్ రావు, చిన్నం అనిల్ కుమార్, సానం సత్తిబాబు, నత్త వెంకటేశ్వరరావు, సంపతి గణేష్, దొడ్ల గణేష్, ఎంపీటీసీలు పేద్ద అప్పన్న, పంతులు వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఓటేయవచ్చు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ ఖాజావల్లి

ఉంగుటూరు: అంగవైకల్యం గలవారు, వృద్ధులు ఇంటివద్ద నుంచే ఓటేసే సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించిందని ఉంగుటూరు రిటర్నింగ్ అధికారి ఖాజావల్లి అన్నారు. గురువారం ఉంగుటూరులో ఏర్పాటుచేసిన నోడల్ అధికార్ల సమావేశంలో ఖాజావల్లి మాట్లాడారు. వృద్ధులు ప్రత్యేక కమిటీ ద్వారా పోస్టల్ బ్యాలెట్ వేయించాల్సి ఉంటుందన్నారు. నోడల్ అధికార్ల విధులను వివరించారు. తహసీలార్ వెంకటశివయ్య, ఏకేఏ స్‌సీఐ గిరిజ, డీఎస్‌పీ విద్య మాట్లాడారు. వంద మంది నోడల్ అధికార్లు పాల్గొన్నారు. గణపవరం మండలం ఉపాధ్యాయులకు నారాయణపురం హైస్కూలులో శిక్షణ ఇచ్చారు.

విశ్వకర్మ యోజన పథకం దరఖాస్తుల పరిశీలన



విశ్వకర్మయోజన పథకం దరఖాస్తులను పరిశీలిస్తున్న పి.శ్రీలత, ఏపీఓ వేణుగోపాల్

దెందులూరు: మండలంలో 341 విశ్వకర్మ యోజన పథకంలో దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ పి.శ్రీలత తెలిపారు. గురువారం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయంలో విశ్వకర్మ యోజన పథకంలో దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వేణుగోపాల్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

చిత్రకళలో అప్పనవీడు విద్యార్థుల ప్రతిభ



చిత్రకళలో ప్రతిభ చాటిన అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

పెదపాడు: చిత్రకళలో అప్పన వీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. 11వ ఆలిండియా చిల్డ్రన్ యూత్ కాంపిటేషన్ పోటీలు 12వ తేదీన విజయవాడలో జరిగాయి, ఈపోటీలో అప్పనవీడుకు చెందిన 60మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఎం సిరివెన్నెల ఆల్ ఇండియా బాల చిత్రకళ అవార్డు సాధించింది. ఆరుగురు విద్యార్థులు బంగారు పతకాలు, పది మంది విద్యార్థులు వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పుష్పావతి, మండల విద్యాశాఖాధికారులు సబ్బితి నర్సింహమూర్తి, డీవీ రమణ, డ్రాయింగ్ మాస్టర్ రజనీకాంత్ విద్యార్థులను అభినందించారు.

కేంద్ర బలగాలతో కవాతు



దెందులూరులో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా, స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలని కోరుతూ సాయుధ బలగాల కవాతును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ లక్ష్మయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ ర్యాలీ పెదవేగి సీఐ కే. శ్రీనివాస్, దెందులూరు ఎస్ఐ కే. స్వామి కవాతులో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్



ఎమ్మెల్యేలు వాసుబాబు, అబ్బయ్యచౌదరి, సుబ్బరాజు, సునీల్ కుమార్‌లను గజమాలతో స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు



ఒకే మోటారు సైకిల్‌పై ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యేలు వాసుబాబు, అబ్బయ్యచౌదరి



వెంకయ్యవయ్యేరు కాలువ బ్రిడ్జిపై నాయకుల బైక్ ర్యాలీ

ఉంగుటూరు/గణపవరం: నియోజకవర్గంలోని నిడమర్రు, గణపవరం, ఉంగుటూరు మండలాల్లో గురువారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సుమారు 40 కిలో మీటర్ల మేర నిర్వహించిన భారీ ర్యాలీ వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. మొయ్యేరు, పిప్పర, అర్దవరం గణపవరం, నిడమర్రు, రాచూరు, నారాయణపురం, చేబ్రోలు మీదుగా గొల్లగూడెం, రామచంద్రపురం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న ఎంపీ కోటగిరి శ్రీధర్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, టీటీడీ సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు తదితరులపై ఆయా ప్రాంతాల్లో ప్రజలు పువ్వులు చల్లి స్వాగతం పలికారు. మళ్లీ గెలుపు తమదేనంటూ ఆనందం వ్యక్తం చేశారు. రామచంద్రపురంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో 33 వేలు మోజరిటీ రాగా, రానున్న ఎన్నికల్లో 1 లక్ష మెజారిటీ రావడం ఖాయమన్నారు. ఎంపీగా సునీల్ కుమార్‌ను, ఎమ్మెల్యేగా తనను, అబ్బయ్యచౌదరిని గెలిపించాలని కోరారు. కారుమూరి సునీల్‌కుమార్, ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడారు. సభ వద్ద ఎమ్మెల్యేలు వాసుబాబు, అబ్బయ్యచౌదరి, సునీల్ కుమార్‌లకు అభిమానులు క్రేన్ సాయంతో గజమాల వేసి స్వాగతం పలికారు. పార్టీ నాలుగు మండలాల నాయకులు దండు రాము, మరడ మంగరావు, మంద జయలక్ష్మి, కరణం బుజ్జి, గొతు రాము, పుప్పాల గోపి, కొరిపల్లి శ్రీను, బళ్ల త్రిమూర్తులు, పైడిముక్కల రామకృష్ణ, పెనుగొండ బాలకృష్ణ, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి తదితరల నేతృత్వంలో ర్యాలీలు నిర్వహించారు.

‘పది’ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తదితరులు

పెదపాడు: పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉమ్మడి జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీపథకంలో మంజూరైన రూ.15లక్షల నిధులతో కెమిస్ట్రీ ల్యాబ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పెదపాడు మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. పాఠశాల ప్రారంభం నుంచే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు అందజేశారు. తొలుత సమగ్రశిక్ష ద్వారా సరఫరా చేసిన 5 కంప్యూటర్లు, ప్రింటర్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైస్ ఎంపీపీ బత్తుల రత్నకుమారి, నాయకులు బత్తుల ఏసురాజు, ప్రధానోపాధ్యాయుడు పీ వెంకటేశ్వరరావు పీఎంసీ చైర్మన్ హృదయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శలు



వేగవరంలో నాగరాజు, రామచందులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: చిట్టిబొమ్మ శ్రీనివాసరావు మరణం బాధాకరమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం వేగవరంలో ఇటీవల మృతి చెందిన శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారుడు రామచందుకు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, నాయకులు వీరంకి సత్యనారాయణ, ఏనుగు రామాంజనేయులు, తోట పద్మారావు, మొర్ల సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పెదవేగి : ఆపదలో అండగా నిలిచి బాధిత కుటుంబాలను ఆదుకుంటానని ఏపీ ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీనేత కొఠారు రామచంద్రరావు అన్నారు. పెదవేగి మండలం కూచింపూడి గ్రామం గోవిందవారిగూడెంకు చెందిన దేవరపల్లి ఆంజనేయులు బుధవారం రాత్రి విద్యుదాఘాతంతో మరణించిన విషయం విదితమే. ఈ మేరకు కొఠారు ఆంజనేయులు భౌతికకాయానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పెదకడిమి గ్రామానికి చెందిన ముసునూరి సరోజనమ్మ మరణించగా, వారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు రామచంద్రరావు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు ‘సిద్ధం’

నియోజకవర్గంలో పాఠశాలల విద్యార్థులు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు	ప్రైవేటు విద్యార్థులు
దెందులూరు	11	656	364
పెదపాడు	18	964	299
పెదవేగి	21	901	421
ఏలూరు రూరల్	12	802	328



దెందులూరు పోలీస్‌స్టేషన్‌కు చేరిన టెన్త్ పరీక్షా పత్రాలు

దెందులూరు: పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఏడాది పాటు రేయింబవళ్లు శ్రమించి కష్టపడి చదివిన విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు వారి జీవితాల భవిష్యత్‌ను నిర్ధారించే తొలిమెట్టుగా ఉంది. ఈ నెల 18వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం ఇంటర్‌నెట్‌లో హాల్‌టిక్కెట్లను సైతం విడుదలచేసింది. జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం పర్యవేక్షణలో దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో పదవ తరగతి పరీక్షలకు ఉన్నత పాఠశాలలు సిద్ధమయ్యాయి. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, డీవైఈఓ, ఎంఈఓలు ఒకటికిరెండుసార్లు తనిఖీలు చేసి పరీక్షల నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు.

పరీక్షల షెడ్యూల్

18వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్, ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1 ,19న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 22న మ్యాథ్స్, 23న ఫిజికల్ సైన్స్, 26న బైలాజికల్ సైన్స్, 27న సోషల్ స్టడీస్, 28న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2, ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1, 30న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2, ఎస్ఎస్ ఒకేషనల్ కోర్సు (థియరీ).

అన్ని ఏర్పాట్లూ పూర్తి



10వ తరగతి విద్యార్థుల పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులు మానసిక ఒత్తిడికి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పావుగంట ముందు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాం.

– అబ్రహం, జిల్లా విద్యాశాఖాధికారి

విద్యార్థులు పరీక్షలకు సిద్ధం



పదవ తరగతి పరీక్షలు రాసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు. సకాలంలో సిలబస్ పూర్తిచేశాం. షెడ్యూల్ ప్రకారం జరిగే పరీక్షలకు విద్యార్థులు సంవత్సర కాలం చదివిన చదువుకు ఈ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలురావాలని ఆకాంక్షిస్తున్నాం.

– ఎంఎస్ఎల్‌వీజీ శర్మ, కొవ్వలి ప్రధానోపాధ్యాయులు

పేదల సొంతింటి కల సాకారం



సోమవరప్పాడులో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



విజయరాయి సచివాలయంలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

దెందులూరు:పేదల సొంతింటి కలను సీఎం జగన్ మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని దెందులూరు మండల వైస్ ప్రెసిడెంట్ వేమూరి జితేంద్ర అన్నారు. గురువారం సోమవరప్పాడు సచివాలయంలో 154 మంది జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య, యడ్ల పరిశుద్ధం, మేకా సాంబశివరావు, వీఆర్ఓ ప్రసాద్‌లు అందజేశారు. ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సర్పంచ్ సరిగే నాగరాజు, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయసాధనలో భాగంగా గూడు లేని ప్రతి పేదవారికి సొంతిల్లు అందించే దిశగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కృషి చేస్తున్నారని విజయరాయి సర్పంచ్ గొట్టాపు కృష్ణవేణి అన్నారు. పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో మెట్ట మీద ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆశయాలతో రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను గురువారం స్థానిక నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి కారకులను శిక్షించాలి



కాళిదాసు కాలనీలో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేత కృష్ణవేణి, మహిళలు

దెందులూరు: ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ టీడీపీ, జనసేన పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని వైఎస్సార్ సీపీ మహిళా నేత కృష్ణవేణి డిమాండ్ చేశారు. గురువారం దెందులూరు కాళిదాసు కాలనీలో మహిళలు, చిన్నారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతిపక్ష టీడీపీ, జనసేన మద్దతుదారులు వేధింపులు, ట్రోల్స్‌ను తట్టుకోలేక గీతాంజలి ఆత్మహత్యకు పాల్పడిందని, ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. గీతాంజలి మరణానికి కారణమైన వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆత్మహత్యలకు పాల్పడడం వల్ల భర్త, పిల్లలు అన్యాయమైపోతారని అన్నారు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలకు స్వస్తి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

నేడు పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

నిడమర్రు: తోకలపల్లి గ్రామంలో రూ.30లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న (ఆముదాలపల్లి నుంచి తోకలపల్లి గ్రామం వరకు) పైప్‌లైన్ నిర్మాణ పనులు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు శంకుస్థాపన చేయనున్నట్టు పార్టీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొనే ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ శ్రేణులంతా హాజరుకావాలని కోరారు.

కేంద్రం హామీలను అమలు చేయాలి

ఉంగుటూరు: రైతుల చలో ఢిల్లీ సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ గురువారం కైకరం సెంటర్లో ఏపీ రైతు సంఘం, ఏపీ ఏపీ రైతు సంఘం, ఏపీ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. 60 ఏళ్లు నిండిన రైతులకు పెన్షన్ రూ.6 వేలు అమలు చేయాలని కోరారు. నాయకులు కోర్ని అప్పారావు, వెజ్జు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడారు. చిత్తా వెంకటేశ్వరరావు, అల్లు గోవిందు, మద్యగోవిందు, వి.శ్రీరాములు, శ్రీను, బాబూరావు పాల్గొన్నారు.

బాధ్యత గల టీచర్లకు గుర్తింపు



టీచర్స్ రమేష్, శ్యామలను సత్కరిస్తున్న గ్రామపెద్దలు

నిడమర్రు: బాధ్యతగల ఉపాధ్యాయులకు సమాజంలో తగిన గుర్తింపు ఎప్పుడు ఉంటుందని సొసైటీ మాజీ అధ్యక్షుడు పత్సమట్ల లక్ష్మీపతిరాజు అన్నారు. గురువారం పత్తేపురంలోని చింతలపాటి మూర్తిరాజు జెడ్పీస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ-1 స్కూల్లో పనిచేసి ఇటీవల బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులు మంతినీడి వెంకట రమేష్, పెద్దిరెడ్డి శ్యామలను గ్రామపెద్దలు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ నడింపల్లి దేవి, గ్రామ పెద్దలు రుద్రరాజు అప్పలరాజు, పల్లి భాస్కరరావు, నడింపల్లి భీమరాజు, టి.అప్పారావు, హెచ్ఎం టీవీ సత్యనారాయణ, గైడ్ టీచర్ కె.సుబ్బారాజు తదితరులున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ.. ప్రతి ప్రాంతంలోనూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. శనివారపుపేట ఇందిరాకాలనీలో రూ.25 లక్షలతో చేపట్టే డ్రెయినేజీ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఏలూరు నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, సీసీ డ్రెయినేజీలు, కల్వర్టులు, బోర్లు, తాగునీటి పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే ఏలూరు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల నిధులు వెచ్చించి సీసీ డ్రెయినేజీలు, రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఏలూరు నగరపాలక సంస్థలో విలీనమైన ఏడు గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. వచ్చే వేసవి నాటికి ఏడు గ్రామాల్లో గోదావరి జలాలను ఇంటింటికీ సరఫరా చేస్తామని చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



భీమడోలు : చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



దెందులూరు : సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాని

భీమడోలు: సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం రాత్రి కోడూరుపాడు గ్రామంలోని ఇద్దరికి రూ.1.65 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా కుటుంబ సభ్యులకు వాసుబాబు అందించారు. అనారోగ్యంతో బాధపడుతోన్న గ్రామానికి చెందిన మన్నే అలేఖ్యకు రూ.లక్ష, అంబటి కోమలికి రూ.65 వేల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్ పేదల పాలిట వరమని, ఆ మొత్తాలతో వైద్య సాయం పొంది సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని వాసుబాబు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్దా బత్తుల పరమేశ్వరరావు, నాయకులు దాసరి దశకుమార్, ఎం.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

దెందులూరు: గోపన్నపాలెం పంచాయితీ వేగవరం శివారుకు చెందిన పంపన లక్ష్మికి దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కృషితో రూ. 50 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అందజేశారు. ఈ సందర్భంగా కామిరెడ్డి నాని మాట్లాడుతూ పార్టీ, కులం, మతం, ప్రాంతం చూడకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధితులకు సాయం అందజేస్తున్నారని తెలిపారు. పంపన లక్ష్మికి రూ. 50వేలు మంజూరు కావడం పట్ల దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి గోపన్నపాలెం గ్రామ సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేధినరావుపాలెం ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు, చల్లచింతలపూడి సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు జొన్నకూటి వెంకటేశ్వరరావు, పుల్లా శివప్రసాద్ ఉన్నారు.